# రచయిత్రి భర్త



ఆరోజు సాయంత్రం ఆఫీసునుండి యింటికి రాగానే వేణుగోపాల్‌కి ఓ శుభవార్త నుు తెలిపింది అతని భార్య మాధవి.

ఐతే ఆ శుభవార్తే దుర్వార్తగా మారి మునుముందు తనకో ప్రాణసంకటమైన సమస్యగా తయారవగలదని అతను ఏమాత్రం ఊహించలేకపోయేడా సమయంలో.

స్నానంచేసి, అప్సరసలా అలంకరించుకున్న అర్ధాంగిని సరససల్లాపాలతో అలరించి, కడుపునిండా కమ్మని టిఫినుతిని, కాఫీతాగి, ఈజీచైర్‌లో సంతృప్తిగా కూర్చున్నాడు వేణు.

మాధవి అతని వెనకనే వచ్చి, కుర్చీ చేతిమీద కూర్చుని అతనిమీదకు కొద్దిగావంగి సెంటు జాజుల వాసనలో అతనికి మత్తెక్కిస్తూ 'మీకోసంగతి చెప్పనా?' అంది ముద్దుగా.

'ఒకటేమిటి? వంద సంగతులు చెప్పు. వింటాను. నా కంతటికంటె పనేముంది కనుక యిప్పుడు?' కులాసాగా నవ్వేడు వేణు.

'అంటే ఏమిటి మీ ఉద్దేశ్యం? నేనెప్పుడూ వాగుతుంటాననీ, మీరేమో ఊరికే కూర్చుని వింటుంటారనేగా మీ అర్థం?' చిరుకోపంతో కొంచెం దూరంగా జరిగింది మాధవి.

'అబ్బ అది కాదోయ్! నీనోటినుండి ఎప్పుడు ఎలాటి మాటలు వచ్చినా వినటం నా కిష్టమే! కమ్మని నీ కోకిల కంఠానికి నా గౌరవభావాన్ని కూడా జోడించటం యిష్టంలేక అలా వింటూ కూర్చోవాలని పిస్తుంది. అంతే!' అన్నాడు వేణు.

ఆధునిక భార్యను ఆనందపరచాలంటే ఆమె రూపవిశేషణాలు, అలంకరణలు, అభిరుచులు మొదలైనవాటిని పొగడటమే కాక మగవాడు అడపాదడపా తనని తాను కించపరచుకుంటూ కూడా ఉండాలన్న విషయాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకున్నాడు వేణు.

'ఇంతకీ అలకమాని అసలు సంగతేమిటో చెప్పు' అన్నాడు దూరంగా జరిగిన భార్యని దగ్గరకు తీసుకుంటూ.

'అబ్బ. చెప్పాలంటే సిగ్గేస్తోందండీ... హుఁ!'

'నాముందు కూడా సిగ్గేమిటి? చెప్పు'

'మరే...మరి...నేను చెప్పేక మీరు నవ్వకూడదు మరి.'

చిన్న పిల్లలా షరతులు పెడుతున్న మాధవిని చూస్తే నిజంగానే నవ్వొచ్చింది అతనికి. ఐనా సీరియస్‌గా ముఖం పెట్టి అబ్బె. నువ్వు నవ్వవద్దంటే నేను మాత్రం ఎందుకు నవ్వుతాను? ఇంక చెప్పు నన్ను చంపక—' అన్నాడు.

'మరి...మరి...నేనో కథ వ్రాసేనండీ!' అంటూ ఓరగా భర్తవంక చూసింది అతని ముఖంలోని భావాలను దొంగచాటుగా పరీక్షచేసే ఉద్దేశ్యంతో.

ఫక్కున నవ్వబోయి వెంటనే దాని పరిణామాలు ఎంత దారుణంగా ఉంటాయో అనుభవం నేర్పిన పాఠాలవల్ల గ్రహించినవాడవటంవల్ల బలవంతాన నిగ్రహించుకున్నాడు వేణు.

'అలాగా! కథ పేరేమిటి? తీసుకురా చూద్దాం' ఎంతో ఆసక్తిని, ఉత్సాహాన్ని ముఖానికి పులుముకుంటూ అన్నాడు.

భర్త అన్నదే తడవుగా ఛంగున లోపలికి గెంతి తను వ్రాసిన మొదటి కథను తీసుకొచ్చి భర్తచేతిలో పెట్టింది మాధవి.

ముత్యాల కోవవంటి అక్షరాలతో వ్రాసి ఉన్న 'ఆధునిక స్త్రీ' అన్న ఆ పదిపేజీల కథను చదివేసరికి తన కళ్లను తానే నమ్మలేకపోయేడు వేణు.

నిజం చెప్పాలంటే ఈనాటి పత్రికా సాహిత్యంమీద అందునా కొల్లలు కొల్లలుగా పుట్టుకొస్తున్న తెలుగు రచయిత్రులమీద యేమంత సదభిప్రాయంలేదు వేణుకి. చాలామంది రచయిత్రులలానే యేవో వంటింటి కబుర్లు, స్త్రీజన పక్షపాతంతో వ్రాసే సిల్లీ గృహకలహాలు, ఊహాకల్పితమైన స్త్రీల సమస్యలు, ప్రాచీన సంస్కృతిపైన దండయాత్ర మొదలైన విషయాలేవో వ్రాస్తుందని ఊహించుకున్న వేణు భార్య వ్రాసిన కథను చదువుతూనే ఆశ్చర్యపోయేడు.

'ఆధునిక స్త్రీ'ని కథ అనేకన్న విమర్శనాత్మకమైన వ్యాసం అంటే బాగుండుననిపించింది వేణుకి. గత రెండు మూడు శతాబ్దాలుగా మన సమాజంలో జరుగుతూ వస్తున్న మార్పులు, తదనుగుణంగా మారుతూవస్తున్న స్త్రీజీవితం, పరిణామ దశలో స్త్రీ ఎదుర్కొన్న సంఘర్షణ, ఆ తరువాత ఆమె ప్రస్తుతం ఎదుర్కొనవలసివస్తున్న ఆర్థిక, సాంఘిక, నైతిక సమస్యలు...అన్నీ వరుసక్రమంలో ఎంతో సహజంగా, నిష్పక్షపాతంగా, విమర్శనాత్మకంగా చిత్రించింది మాధవి. భాషకూడా చాలా పదునుగా, శైలి బిగువుగా ఉండి పాఠకులను విడవకుండా చదివించేలా ఉంది. ఆకథ చదువుకున్నంతసేపూ తనకి అంతవరకు తెలియని ఒక 'నూతన వ్యక్తి'ని మాధవిలో చూడగలిగేడతను. ఎప్పుడూ కలకల నవ్వుతూ, మృష్టాన్న భోజనంతో, అందమైన అలంకరణతో, సరససల్లాపాలతో భర్తను ఆనందింపజేయటం తప్ప మరో వ్యాపకం లేనట్లు కనిపించే మాధవిలో అంతటి ఆలోచనాశక్తి ఉందంటే అతనే నమ్మలేకపోతున్నాడు.

'ఏమిటాలోచిస్తున్నారు? నేను వ్రాసిన కథ బాగలేదా?' అన్న భార్య ప్రశ్నతో యీలోకంలోకి వచ్చేడు వేణు.

'కథకేం బ్రహ్మాండంగా ఉంది. దీన్ని ఏపత్రికకు పంపించుదామా అని ఆలోచిస్తున్నాను' అన్నాడు.

భర్తనుండి అలాటి ప్రోత్సాహాన్ని ఎదురుచూడని మాధవికి ఆమాటలు అమృతతుల్యంగా తోచినయ్.

మర్నాడు ఉదయం ఆఫీసుకు వెళ్తూ దార్లోనే దానిని ఒక ప్రఖ్యాత వారపత్రిక పేర పోస్టుచేసేడు వేణు.

పోస్టుచేసిన దగ్గరనుండి వారం వారం పత్రిక విప్పి చూడటం, అందులో తన కథ లేకపోవటంవల్ల మాధవి నిరుత్సాహపడటం జరుగుతుండేది. చివరికెలాగైతేనేం రెండునెలల తరువాత మాధవి కథ అచ్చయింది.

దాంతో ఎక్కడలేని హుషారు వచ్చి వరుసగా నాలుగైదు కథలు వ్రాసి వివిధ వార, మాసపత్రికలకు పంపించి. మూడు నాలుగునెలలు గడచేసరికి అవన్నీ అచ్చయినయ్.

ద్విగుణీకృతోత్సాహంతో వెంటవెంటనే వ్రాయటం మొదలెట్టి చివరికి ఏడాది తిరిగేసరికి ప్రఖ్యాత కథానికా రచయిత్రిగా స్థిరపడిపోయింది మాధవి. ఇక నవలలు కూడా వ్రాయాలన్న ఆలోచన బయల్దేరింది ఆమెలో.

మాధవి పరంగా యింత ఆశాజనకమైన మార్పులు జరుగుతుంటే వేణు స్థితిమాత్రం నానాటికీ యిరకాటంలో పడసాగింది.

మొదట్లో మాధవి వ్రాసిన నాలుగైదు కథలు అచ్చయినరోజుల్లో ఆఫీసులో అతని సహోద్యోగులు—

'ఏమోయ్ వేణుగోపాల్? మీ శ్రీమతి యీమధ్య కథలు వ్రాస్తోందిటగా!' అనడిగారు.

'ఔను...' ఆనందాన్ని, గర్వాన్ని అణచుకుంటూ ముక్తసరిగా జవాబిచ్చేడు వేణు.

'అదృష్టవంతుడివి...టాలెంటెడ్ వైఫ్ దొరికింది.' చిరాగ్గా చూసేడు వేణు 'ఏం మీరంతా అంత దురదృష్టవంతులా?' అన్నమాట అతని నాలిక చివరిదాకా వచ్చి ఆగిపోయింది.

మరోరోజు ఒక ఫ్రెండు కొంపలు ముంచుకు పోతున్నట్లు అడిగాడు 'అన్నట్టు వేణూ! ఇంతకీ ఆ కథలన్నీ మీ శ్రీమతేనా వ్రాసేది, లేక నువ్వు వ్రాసి పెడ్తావా?' అని'

'నేను వ్రాస్తే, ఎవరిపేరో పెట్టుకునే ఖర్మేం పట్టింది? నాపేరుకేం, లక్షణంగా ఉంది. దాన్నే పెట్టుకుని వ్రాసేవాణ్ణిగా!'

'అహఁ అది కాదోయ్. ఈ మధ్య పత్రికల్లో ఆడవాళ్లకే ఎక్కువ డిమాండ్ ఉంటోందిగా. అందుచేత చాలామంది మగవాళ్లు తమ స్వంతపేర్లు కాకుండా భార్య పేరో, చెల్లెలి పేరో, ప్రేయసి పేరో పెట్టుకుని వ్రాస్తున్నారనీ, అప్పుడే వాళ్ల రచనలు త్వరగా అచ్చవుతున్నాయనీ విన్నానోయ్. అందుకని అడుగుతున్నాను'

అదేమోగాని, మా విషయంలో అలా కాదు. ఐనా అడ్డమైన చెత్తా వ్రాయటానికి నేనేమన్నా సెంటిమెంటల్ ఫూల్నా? అలాటి రాతలన్నీ ఆడవాళ్లకే సరిపోతయ్' అన్నాడు విసుగ్గా వేణు.

మరికొందరు మహానుభావులు సూటిగా 'నువ్వు వ్రాసిపెడ్తావా?' అని అడగకపోయినా—

'కథలు వ్రాయటంలో మీ ఆవిడకు నువ్వు ఏమైనా హెల్పు చేస్తావుటోయ్?' అనడిగేరు.

అప్పటికే రచయిత్రి భర్తగా అనేక మార్లు క్రాస్ ఎగ్జామినేషన్‌కి గురైన వేణు సహనాన్ని కోల్పోతూ 'కథలు వ్రాయటమంటే ఏమైనా వంట చెయ్యు

## రచయిత్రి భర్త

టంటండి! యితరుల హెచ్చు చెయ్య టానికి' అంటూ విరుచుకుపడ్డాడు వాళ్ళ మీద.

మాధవి పేరు రచయిత్రిగా స్థిరపడు తున్నకొలదీ వేణు తమ యింటి వాతావర ణంలో కూడా చాలా మార్పులు రావటం గమనించేడు.


# మైకో ఫిల్టర్ ఇన్సర్టులను కొనండి...

## మీ ఫ్యూయెల్ ఇంజక్షన్ ఎక్విప్‌మెంటును సంరక్షించుకోండి




**MICO** **LICENCE BOSCH**

మోటార్ ఇండస్ట్రీస్ కం. లిమిటెడ్, బెంగుళూరు.

అనుమతి పొందిన ప్రతినిధులు

■ దుర్గా డీసెల్ హౌస్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ-2 ■ ఎస్. ఎన్. డీసెల్ సేల్స్ & సర్వీస్, పటేల్‌నగర్, ఒంగోలు ■ నేషనల్ ఆటో & హార్డ్‌వేర్ స్టోర్సు, కాశేశ్వరరావు రోడ్డు, గుక్కంగ్‌హంపేట పోస్టు, విజయవాడ ■ ప్రీమియర్ ఏజెన్సీస్, "దుర్గాభవన్", 141, రాష్ట్రపతి రోడ్డు, సికిందరాబాదు ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్, రామదాసు బిల్డింగ్స్, పో. బా. నెం. 42, సుభాష్ రోడ్డు, కాకినాడ-1 ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్, బందరు రోడ్డు, విజయవాడ-2 ■ శ్రీ అరుణ ఆటోమొబైల్స్, రామదాసు బిల్డింగ్స్, సౌదార రోడ్డు, విశాఖపట్టణం-4.

ASP-MICO-184 TEL


ఎంతో అణకువగా, సౌమ్యంగా వుండే మాధవిలో ఆత్మ విశ్వాసం, కించిత్ అహం భావం కూడా తలెత్తినట్లు గ్రహించేడు.

ఇంతకు ముందు తను అన్న ప్రతి మాటనీ ఔనని సమర్థించే మాధవి ప్రతి చిన్న విషయానికీ వాగ్వివాదాలలోకి దిగ టం, తన ప్రతి కదలికనూ, ప్రతి పలు కునీ విమర్శనాత్మకంగా చూడటం, చర్చలు జరపటం చేస్తోంది. మొదట్లో ఈ రక మైన ప్రవర్తనకి కొంచెం బాధపడ్డా వెం టనే సహృదయుడైన వేణు ఆమె వ్యక్తి త్వాన్ని గౌరవించటం నేర్చుకున్నాడు.

ఓసారి ఆమె వ్రాసిన కథను పోస్టు చేసేముందు అలవాటు ప్రకారం శ్రద్ధగా చదివేడు వేణు. 'ఇదేమిటి? నువ్వు కూడా ఈ మధ్య మగవాళ్లను దుయ్యబట్టటం నేర్చుకున్నావే?' అన్నాడు నవ్వుతూనే.

'ఏం అలా వ్రాస్తే తప్పా?' ఎదురు ప్రశ్న వేసింది మాధవి.

మొదట తెల్లబోయినా వెంటనే సర్దు కుని నవ్వేడు వేణు.

'ఇందులోని తప్పొప్పుల సంగతి నేను మాట్లాడటం లేదు. ఇప్పటికే రచయి త్రుల కలాలనుండి వెలువడుతున్న ఈ రక మైన రచనలతో పాఠకులు విసిగిపోతు న్నారు. నువ్వు కూడా వాళ్ల ప్రాణాలు తీయటం ఎందుకూ అని నా బాధ! ఐ పిటీ దోజ్ పూర్ రీడర్స్' అంటూ బయటకు వెళ్లేడు.

'ఈయనకేం తెలుసు? ఈ నాడు పత్రికా సాహిత్యాన్ని పఠించే వాళ్ళలో స్త్రీలే ఎక్కువగా వుంటున్నారు. వాళ్లకి అలాటి రచనలంటేనే యిష్టం. పత్రికాధి పతులు కూడా వాటినే ఎక్కువగా ప్రచుర ణకి స్వీకరిస్తున్నారు. ఈ రోజుల్లో రచ యితలకు కావలసింది పాప్యులారిటీ. వాళ్ల లోని 'సరుకు'ను చూసేదెవరు?' అను కుంది స్వగతంలో మాధవి.

మరో ఏడాదివరకు అదే పంథాలో రచ నలు చెయ్యాలని దిట్టంగా తీర్మానించు కుంది మాధవి.

అప్పటికి కొద్ది రోజుల్లోనే తల్లి కాబోతోంది మాధవి. విశ్రాంతి తీసుకునే ఉద్దేశ్యంతో నాలుగు నెలల వరకు యేమీ

( 52వ పేజీ చూడండి)

# రచయిత్రి భర్త

(14-వ పేజీ తరువాయి)

వ్రాయలేదు. ఆమె స్నేహితులు, అభిమాన పాఠకులు 'ఏమిటీ మధ్య హఠాత్తుగా మానేశావ్? నీ కలం బద్ధకిస్తున్నట్టుందే?' అంటూ కుప్పలు కుప్పలుగా ఉత్తరాలు వ్రాయటం ప్రారంభించేరు తన అభిమానుల సంఖ్యను చూసుకుని ఆనందంగా, గర్వంగా నవ్వుకుంది మాధవి.

పాప పుట్టిన నాలుగు నెలల తరువాత విజయవాడలో తెలుగు రచయిత్రుల సమావేశం జరిగింది. ఆ సమావేశ కార్యక్రమాల్లో తను ఒక ముఖ్యమైన ఉపన్యాసం యివ్వవలసి వుండటంవల్ల మాధవికి విజయవాడ వెళ్లక తప్పలేదు. అయితే ఆమె ప్రయాణానికి పాప ఒక అవరోధం అయింది.

'నాలుగునెలల పిల్లను తీసుకువెళ్తే వాళ్లంతా ఏమనుకుంటారు? అదీకాక ఈ మండు వేసవిలో పసిపిల్లను అంత దూరం తీసుకుపోవటం మంచిదికాదు ఎలా? పోనీ నేను ప్రోగ్రామ్‌ని కాన్సిల్ చేసికుంటాను' అన్నది దిగులుగా మాధవి.

'ఇలాటి అవకాశాలు ఏ యేడాదికోసారో తప్ప రావు నాల్గురోజులు కళ్లు మూసుకుంటే సరి. పాపని నా దగ్గర ఉంచేసి నువ్వెళ్లు' అన్నాడు వేణు.

అనటమే కాక ప్రయాణానికి అన్ని యేర్పాట్లు చేసి, ఆమెను బలవంతంగా ఒప్పించి పంపించేడు.

మాధవి లేని ఆ నాలుగు రోజుల్లోనూ నానా అవస్థలు పడ్డాడు వేణు. రోజూ మూడుగంటల కొకసారి పాలు కలిపి పాపకి పట్టటం, అది పాడుచేసిన బట్టలను తీసి అవతల పడెయ్యటం, ఏడిచినప్పుడల్లా సముదాయించటం యివన్నీ అలవాటు లేనందున చెయ్యటానికి కష్టంగా ఉండేది. దానికితోడు ఎంత ఏడుస్తున్నా మాధవి స్పర్శ తగలగానే యిట్టే ఏడుపు మానేసే పాప అతను ఎంత సముదాయించినా ఏడుపు మానదు సరికదా మరింత గుక్కపట్టి ఏడ్చేది. చివరకు అది ఏడుపు మానేసరికి యిద్దరికీ కూడా నీరసం వచ్చేది. ఐతే యివన్నీ పెద్ద సమస్యలుగా తోచలేదు వేణుకి.

సహజంగానే అతనికి పిల్లలంటే యిష్టం. అందునా తన రక్తాన్ని పంచుకుని మొదటిసారిగా పుట్టిన పాపంటే అతనికి పంచప్రాణాలూను. అన్నీ మాధవి పోలికలే పుణికి పుచ్చుకుని పుట్టిన పాపను చూస్తూ నాలుగురోజులూ మాధవి లేని లోటును కొంతవరకు మర్చిపోగలిగేడు వేణు.

కాని, మాధవిని అలా పంపి తనుపిల్లను దగ్గర పెట్టుకుని నాలుగురోజులు సెలవు మీద యింట్లో ఉండటం యిరుగుపొరుగు వారికి, మిత్రులకు చాలా విడ్డూరంగా కనిపించింది.

పక్కింటి బామ్మగారు ఆ నాలుగు రోజుల్లోనూ కనీసం నంభై సార్లన్నా వచ్చి అతనికి సంభవించిన దుస్థితికి తాను భూతి వలకబోస్తూండేది.

'ఇంతకీ అమ్మాయి ఎక్కడికి వెళ్లిందన్నావ్? పాపని ఎందుకు తీసుకు వెళ్లలేదన్నావ్?' అన్న ప్రశ్నను మరీ మరీ అడిగి తెలుసుకున్నా ఆవిడకి తృప్తి కలగలేదు.

చివరికి మనసుండ బట్టలేక 'ఐనా యిదెక్కడి చోద్యం బాబూ, ఎంతమీటింగు లయితే మాత్రం నాలుగునెలల పసికందుని వదిలి అట్లా పోతుందా? నీకైనా ఎలా తోచలేదు? ఆడదానికి అలుసిస్తే నెత్తికెక్కి కూర్చుంటుంది. ఆనక నీయిష్టం' అంటూ అక్కడికి తను ఆడదికానట్లు అతనికి సలహాయిచ్చి మరీ వెళ్లింది.

అతను సెలవు పెట్టిన రెండవరోజున ఆఫీసు వాళ్లిద్దరు వచ్చేరు అతనికోసం.

---

డాక్టర్ కబుర్లు

## ఎంఫిసీమాకి వ్యాయామం

ఎంఫిసీమా అనే జబ్బు - పరిస్థితి ఉంది. అదీ ఉబ్బసం వంటిదే. అయితే, ఇది ఉబ్బసం లాగ ఏదయినా పడక వచ్చేది కాదు ఊపిరితిత్తులలో మార్పుల



3.

వల్ల వచ్చేది. మధ్య వయస్సు తర్వాత ఇది చాలామందికి వస్తుంది.

ఆయాసంగా ఉంటుంది, ఊపిరి వదలటం కష్టంగా ఉంటుంది. రాత్రిపూట శ్వాసతీసేదారులలో కూడుకున్న కఫ పదార్థాలు ఊపిరితియ్యటానికి అడ్డుపడ్తాయి

దీనికి గుణం ఇచ్చే వ్యాయామం - ఊపిరి తీసేప్పుడు పొట్టని బయటికి తొయ్యాలి; బయటికి వదిలేప్పుడు లోపలికి లాగాలి. (తొందరగా లో వూపిరి, నెమ్మదిగా బయటి ఊపిరి)

నుంచుని బల్లమీదికి కొద్దిగా వంగి చేస్తే తేలికగా ఉంటుంది. కూర్చున్నప్పుడూ ముందుకి వంగవచ్చు. పడుకున్నప్పుడు పొట్ట మీద బరువు కొద్దిగా ఉండవచ్చు. దీనికోసం ప్రత్యేకంగా చేసి అమ్మే బెల్టులు ఉంటాయి, అవీ వాడవచ్చు.

హెచ్. ఎల్. హెర్సెన్‌సోన్
(కాపీరయిటు)

ఖర్మకొద్దీ ఆరోజు పనిమనిషి రాక పోవటం వల్ల పాప బట్టలన్నీ ఖరాబ [illegible]టం వల్ల కొంచెం మంచిగా ఉన్నబట్టలు రెండు నీళ్లల్లోముంచి ఆరేసేడు వేణు. సరీగ్గా అదే సమయానికి వచ్చేరు అతని ఆఫీసువాళ్లు.

'అరెరె! అదేం పనోయ్!' అంటూ గావు కేకపెట్టేడొకతను.

'నువ్వు బాగానే ఉన్నావా? నాలుగు రోజులు సెలవుపెడ్తే ఆరోగ్యం బాగా లేదేమో ననుకున్నాం' అన్నాడు యింకొకతను.

'ఇంతకీ మీ శ్రీమతేది? ఆ బట్టలు నువ్వు ఆరవేస్తున్నావెందుకు?'

'రేపటినుండి విజయవాడలో రచయిత్రుల సమావేశం జరుగుతోందికదూ? అందువల్ల మొన్నరాత్రే బయల్దేరివెళ్లింది మాధవి' అన్నాడు వేణు.

'పసిపిల్లలను వదిలి వెళ్లవలసినంత ఖర్మేం పట్టిందంట? ఆ సమావేశాలు అంత గొప్పవేమిటి? ఆవిడకు యిల్లూ సంసారం కన్నా సభలూ, సమావేశాలె ముఖ్యమా?'

'ఆమెను నేనే బలవంతపెట్టి పంపించేనండీ! ఇలాటి అవకాశాలు అందరికీ అన్ని రోజుల్లోనూ రమ్మంటే రావుకదా. నాలుగు రోజులపాటు కళ్లు మూసుకుంటే సరి—ఐనా నాపిల్లపనులు నేను చేసుకుంటే అందులో తప్పేముంది? అదేమంత అవమానకరమైన విషయం కాదనుకుంటాను.' అన్నాడు సీరియస్‌గా వేణు.

దాంతో ఆ మిత్రులిద్దరూ అతన్నో పిచ్చివాణ్ణి చూసినట్లు చూసేరు.

చివరకు 'ఆమె గొప్ప రచయిత్రే కావచ్చు. కాని ఆవిడ నీ భార్య అన్న విషయం మర్చిపోకు బ్రదర్! రచయిత్రిగా ఆమెను నువ్వు గౌరవించినా, భార్యగా అణచి ఉంచవలసిన బాధ్యత నీకుంది. తరువాత ఎంత విచారించీ లాభం లేదు' అని వెళ్లిపోయేరు.

వాళ్లన్న వాక్యాలు ఒక్కొక్కటే వచ్చి అతని గుండెకు ములుకుల్లా తాకినయ్. వాళ్లన్న దాంట్లో నిజం లేకపోలేదేమో [illegible]పించింది కాసేపు. ఐనా యిప్పుడు మాధవిని కాన్ఫరెన్సుకి పంపినంత మాత్రాన అందులో అతిస్వేచ్ఛ నివ్వటమేముంది అనుకున్నాడు కాసేపు.

'నా పిల్లకోసం నేను శ్రమపడుతుంటే మధ్య వీళ్ల[illegible]కెందుకంత బాధ?' అన్న





ఏజెంట్లు: ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
బకింగ్‌హామ్ పేట, విజయవాడ—2.

ఆలోచనలో కాసేపు పడ్డాడు వేణు.

ఆఖరుకి భార్యాభర్తల అన్యోన్యతను వాళ్ళకు పిల్లలమీదగల అవ్యాజాను రాగాలను చూసి సహించగలిగేశక్తి నూటికి తొంభైతొమ్మిది మంది మనుషుల్లో ఉండదన్న నిర్ధారణకి వచ్చేడు వేణు. దానికి కారణం అంత ఉన్నతంగా, మనస్ఫూర్తిగా అందరూ తమవారిని ప్రేమించలేక పోవటమే అనిపించిం దతనికి.

ఏది యేమైనా అతని మనసులో విలాటి దురుద్దేశాలు లేకపోయినా వాళ్ళూ వీళ్ళూ అన్నమాటలు అతనిని మనశ్శాంతికి దూరం చేసినయ్. ఊరికే పని మనిషిమీద, ఆఖరికి పసిదానిమీద కూడా చిరాకుపడటం మొదలెట్టేడు. అంతలోకే పశ్చాత్తాపం కలిగి పాప శరీరమంతా ముద్దులతో నింపేడు.

ఆ నాలుగురోజుల నరకం గడచేక మాధవి తిరిగి వచ్చింది. ఇంటికి రాగానే కాన్ఫరెన్సు విశేషాలను భర్తతో వివరంగా చెప్పాలని ఉత్సాహంతో వచ్చిన మాధవి భర్త ముఖంలోని నిర్లిప్తతను చూసి ఆశ్చర్యపోయింది.

ఎంతో బ్రతిమాలి అడగగా తన అనుభవాలన్నీ భార్యకు పూసగుచ్చినట్లు చెప్పేడు వేణు.

అంతా విని ఫక్కున నవ్వింది మాధవి. 'ఇంత చిన్న విషయానికే అంత బెంబేలు పడితే ఎలాగండీ! లోకులు కాకులని ఊరికే అన్నారా? ఎంతసేపూ ఎవరికివారు ఎదుటివారి సంసారాన్నిగూర్చి ఆక్షేపించేవారే తప్ప తమ సంసారాల్లోని లొత్తులను గురించి ఎవరూ ఆలోచించుకోరు. మీ ఫ్రెండ్సందరికీ మనల్నిచూస్తే జెలసీ! తమలోని అసంతృప్తిని వాళ్ళీరకంగా పూడ్చుకుంటారు' అంటూ అతని నుదిటిమీద చిన్నగా ముద్దుపెట్టుకుంది. ఆమె స్పర్శ, ఆమె మాటలు అంతవరకు భగభగ మండుతున్న అతని గుండెకు చల్లదనాన్ని, హాయిని చేకూర్చినయ్.

ఐతే బయటకి వెళ్ళినప్పుడల్లా అతను వినేమాటలు, ఎదుర్కొనే అనుభవాలు మరల మరల అతని గుండెని పిండుతూనే ఉన్నాయ్.

చాలామంది సన్నిహితులు అతనిని పేరు పెట్టి పిలవటం మాని 'రచయిత్రి మొగుడుగారూ!' అనటం మొదలెట్టేరు.

# రచయిత్రి భర్త

ఐతే తనకిచ్చిన ఆ బిరుదులో గౌరవమే ఉన్నదో, హేళన ఉందో అర్థం కాలేదతనికి.

ఆ చిరాకును అడపాదడపా మాధవిమీద చూపటం, దానికి సమానమైన ప్రతిఫలాన్ని ఆమెనుండి తిరిగి పొందటం కూడా జరుగుతుండేది.

అగ్గిమీద ఆజ్యం పోసినట్లు వేణులోని అశాంతిని రెచ్చగొట్టే మరో సంఘటన జరిగింది.

ఓరోజు సాయంత్రం మాధవి ముందు గదిలో కూర్చుని దీక్షగా వ్రాసుకుంటుంది. పక్కనే మంచంమీద పడుకుని పాపతో ఆడుకుంటున్నాడు వేణు.

ఇంతలో కిలకిలమన్న నవ్వులు వినిపించి యిద్దరూ బయటకు వచ్చేరు.

ఎవరో నలుగురమ్మాయిలు చూట్టానికి కాలేజీ విద్యార్థినులలా వున్నారు. 'మాధవిగారిల్లు యిదేనాండీ?' అనడిగేరు.

'ఔను. రండి' అంది మాధవి చిరునవ్వుతో.

'ఇది వేణుగోపాలరావు ఇల్లు కాదిప్పుడు. మాధవిగారి యిల్లు' అనుకున్నాడు కసిగా వేణు మనసులో. అతను వెంటనే లోపలికి వెళ్ళిపోయేడు—'ఈయన మా భర్తగారు' అంటూ ఆ కాలేజీ అమ్మాయిలకు పరిచయం చెయ్యబడటం యిష్టంలేక

ఆ అమ్మాయిలు నలుగురూ లోపలికి వచ్చి కుర్చీల్లో కూర్చుని మాధవిని నఖ శిఖ పర్యంతం... ఇసలీవిడ మానవజాతికి చెందిన స్త్రీయేనా కాదా అన్నట్లు పరిశీలనగా చూడసాగేరు.

ఆవిడకూడా తమలాంటి స్త్రీయే అన్న నిర్ధారణకి వచ్చిన తరువాత ఆమె అందంగా ఉన్నదా లేదా, ఎలాటి చీర కట్టుకుంది, ఏ రకంగా కట్టుకుంది, మెడలో పుస్తె తాడు, చేతికి మట్టిగాజులు ఉన్నవా లేవా మొదలైన అంశాలను క్షుణ్ణంగా చదివి తెలుసుకున్నారు.

ఆ పది నిమిషాల టైములోను, టీ కాచి తీసుకు వచ్చింది మాధవి.

టీ తాగేక చురుకుగా ఆమెను ప్రశ్నలు వెయ్యటం మొదలెట్టేరు. 'మీ రెంతవరకు చదువుకున్నారు?' 'మీ వయసెంత?' 'మీవారి ఉద్యోగం ఏమిటి?' 'ఎంతమంది పిల్లలు?' 'ఏయే సమయాల్లో మీరు వ్రాస్తుంటారు?' 'మీకు మూడ్ రావాలంటె ఏం చేస్తారు?' 'ముందుకథంతా మనసులో అనుకుని వ్రాస్తారా, లేక అప్పటి కప్పుడు కలం ఎలా సాగితే అలా వ్రాస్తారా?' అన్నవి వాళ్ళడిగిన ముఖ్యమైన ప్రశ్నలలో కొన్ని.

అన్నిటికీ ఓపికగా మాధవి సమాధానాలిస్తుంటే ఆ ఆడవాళ్ళ ప్రశ్నోత్తరాలను పక్కగదిలో కూర్చుని ఉత్సాహంగా వింటున్న వేణు, 'మీరేమీ అనుకోకుండా ఉంటే నాకందరికీ ఓ ప్రశ్న అడగాలనుంది... మీ దాంపత్య జీవితాన్నిగూర్చి మీరెలా ఫీలవుతున్నారు? — యింకా సింపుల్‌గా అడగాలంటే — మీ ఆయన మిమ్మల్ని బాగా చూస్తారా?' అన్న ప్రశ్న విని గతుక్కుమన్నాడు.

మాధవికూడా తత్తరపడింది. 'ఇదేమిటి? ఎందుకలా అడుగుతున్నారు?' అనడిగింది హీనస్వరంతో.

'మీ రచనల్లో ఎప్పుడూ మీరు పురుషులను దుయ్యబడుతుంటారు. భర్తవల్ల కష్టాలు పడుతున్న స్త్రీలమీద సానుభూతి చూపిస్తూంటారు. అందుకే మాకీ సందేహం కలిగింది. ఎంతకథలైనా స్వానుభవాలు కొన్ని రచయితలు తమ రచనల్లో చూపక మానరు.'

రెండు క్షణాల నిశ్శబ్దం తరువాత మాధవి అంది 'మీ రడిగిన ఈ ప్రశ్న నా రచనలనుగురించి ఓసారి నేనే ఆలోచించుకునేట్లు చేస్తోంది. ఐనా మీరు సూటిగా అడిగేరు కనుక నేనుకూడా సూటిగానే సమాధానం చెప్తున్నాను. ఆయన మీ భాషలో నన్ను బాగానే చూస్తారు. మరొక్క సంగతేమంటే నేనా రకమైన రచనలు చెయ్యటానికి మావారి ప్రోత్సాహము, మనఃపూర్వకమైన అంగీకారము ఎల్లవేళలా నాకు లభిస్తున్నాయ్.'

ఆ తరువాత అరగంటసేపూ వాళ్ళేం మాట్లాడుకుందీ వినపడలేదు వేణుకి. ఐతే ఒక్కటిమాత్రం అనుకున్నాడు. 'వీళ్ళంతా ఈ రచయిత్రులను అడగవలసింది 'మీవారు మిమ్మల్ని బాగా చూస్తారా?' అని కాదు. 'మీరు మీవారిని బాగాచూస్తారా?' అని అడగాలి' అని.

ఆ సంఘటన తరువాత మాధవి తన రచనలలో మగవాళ్ళను – ముఖ్యంగా భర్తలను దుయ్యబట్టటం తగ్గించుకుంది.

కాని వేణులోమాత్రం నానాటికీ విరక్తిలాటి భావమేదో గడ్డకట్టుకో సాగింది. రచయిత్రిగా మాధవి పేర్ప్రతిష్ఠలు యినుమడిస్తున్న కొలదీ అతను భార్యకు మానసికంగా దూరం కాసాగేడు.

ఆ రోజు ఆఫీసునుండి చాలా చిరాగ్గా వచ్చేడు వేణు. దానికి కారణం ఆఫీసులో అతని మిత్రులు అడిగిన కొన్ని ప్రశ్నలే!

ఏదో మాటల సందర్భంలో వేణు నానాటికీ పెరిగిపోతున్న ధరలు, ఎదుగూ బొదుగూలేని సామాన్య ఉద్యోగస్తుల జీతాలను గురించి మాట్లాడుతుంటే ఒకతను అందుకుని 'నీకేమోయ్' రెండు చేతులా సంపాదిస్తున్నావ్.' అన్నాడు.

'అదేం? మీరంతా ఒక్కచేత్తోనే సంపాదిస్తున్నారేమిటి' అన్నాడు నవ్వుతూ వేణు.

'అదికాదోయ్. నీ భార్య రచనలమీద కూడా డబ్బు వస్తుందిగా. అదంతా బాంకులో వేస్తూనే ఉండిఉంటావ్' అన్నాడు ఇంకొకతను

'ఇంతకీ ఒక్కో కథకి ఎంతపైకం ముట్టచెప్తారోయ్?' అని ఆత్రంగా అడిగేడు మరొకతను.

'వాళ్ళేం వందలు వేలూ యివ్వరు– బాంకులో దాచుకుంటానికి—' కోపాన్ని దిగమింగుకోటానికి శాయశక్తులా ప్రయత్నిస్తూ అన్నాడు వేణు.

'దాచుకునే డబ్బునుగురించి ఎవరు మాత్రం పైకి చెప్పుకుంటార్లే!' ఒకతను విసిరేడు.

మొత్తానికి ఆ సంభాషణ వేణు మనసుని తీవ్రంగా గాయపరచింది. వాళ్ళందరూ తనని చూసి అసూయ పడటమేకాక పరోక్షంగా తనని అవహేళనిస్తున్నట్లు భావించుకుని కించపడ్డాడు.

ఆ రకమైన మనస్థితిలో అతను యింటికి చేరుకునేసరికి ఎదురుగా మాధవి తల్లిదండ్రులిద్దరూ కనపడ్డారు

చెప్పాపెట్టకుండా ఊడిపడ్డ అత్తమామలను చూస్తే ఆ సమయంలో చెడ్డ చిరాకేసింది వేణుకి. పైగా దిగులుగా ముభావంగా ఉన్న వారి ముఖాలను చూసి 'ఏమైనా చావు కబురు తేలేదుకదా మహానుభావులు,' అనుకున్నాడు.

మర్యాదగా వాళ్ళని పలకరించి లోపలికి వెళ్ళేడు. స్నానం, టిఫిన్ అన్నీ అయి తీరికగా అతను కూర్చున్నాక అత్తమామలిద్దరూ వచ్చి, మెల్లగా అతని పంచన చేరేరు.

కొన్ని నిమిషాలు గడచేసరికి ముక్కు చీదిన శబ్దం వినపడేసరికి వేణు ఉలికిపడి అత్తగారివంక చూసేడు.

ఓ చిన్నదగ్గుదగ్గి వేణు మామ మొదలెట్టేడు. 'చూడు అల్లుడూ. సంసారమన్న తరువాత భార్యాభర్తలమధ్య ఏవో మాటామాటా రావటం మామూలే. అంత మాత్రాన భార్యాభర్తలు ఒకరిమీద ఒకరు ద్వేషం పెంచుకోవటం, దెబ్బలాటలకు దిగటం మంచిదికాదు నాయనా! నువ్వా చదువుకున్నవాడివి. బుద్ధిమంతుడివి. మీ నాన్నా, నేనూ చిన్ననాటి స్నేహితులం. అందుకే ఎవరెన్నిమాటలు చెప్పినా వినకుండా పట్టుబట్టి అమ్మాయిని నీ కిచ్చేం!' అంటూ ఆగి భార్యవంక చూసేడు.

ఈ ఉపోద్ఘాతమంతా దేనికోసమో అర్థం కాలేదు వేణుకి. అదే సంగతి పైకి అన్నాడు. 'మీరేమంటోందీ నా కర్థం కావటం లేదండీ!' అని

డొంకతిరుగుడుగా అదీ యిదీ అని అరగంట తరువాత అత్తమామలిద్దరూ


నెలకు రు. 10 వంతున చెల్లించి ట్రాన్‌సిస్టర్ హొందండి!




వరల్డ్‌హాయిస్' 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ ట్రాన్‌సిస్టర్ అద్భుతమైనది. ప్రపంచఖ్యాతి శక్తివంతము, పూర్తిఆకర్షణగల సరికొత్త జపాన్ మోడల్. ధర రు.165 డైల్‌లైట్ దీని ప్రత్యేకత. ప్రతి గ్రామానికిపట్టణానికిపంపగలం. నేడే వ్రాయండి

ALL WORLD AGENCY (T)
Kalyanpura, Delhi—6



మీకు మరియు
ఇతరులకు






ఆహ్లాదకరం... సువాసన
వెదజల్లు తాజా పుష్పముల... ప్రియ
సువాసనలకు
బెంగాల్ కెమికల్
కలకత్తా * బొంబాయి * కాన్పూరు * ఢిల్లీ

# అధ్యయనహారం

## వ్యాఖ్యాను గేయాలు

*** శిశిర ***

(గత సంచిక తరువాయి)

12. దలంపాటి వెంకటగుడి
రసిక హృదయపద్మ హేళి
సెర్బుముదిరి పన్యసించె
రమణాశ్రమ పాదధూళి.

V



14. రంగస్థల నాయకమ్మ
తేనె తుట్టెవంటి కొమ్మ
విమర్శింప ముంగోపం
అడపిల్లకిద పాపం.

(ఇంకా ఉంది)




13. శాస్త్రిపాద సుబ్రమణ్య
వదన రదన సొగసగణ్య
మననుకరణ సాధ్యసృష్టి
నవరసాల కుంభవృష్టి. V

# రచయిత్రి భర్త

తేల్చిన విషయమేమంటే యిటీవల మాధవి వ్రాసిన ఒక నవలను వాళ్ళు చదవటం జరిగింది. అందులో రచయిత్రి అయిన భార్యను ఎన్నోరకాలుగా హింసలుపెట్టే భర్తను చిత్రించింది. మాధవి తన సంసారంలో జరిగిన విషయాలనే యధాతధంగా చిత్రించిందని ఆ వృద్ధదంపతుల దృఢ విశ్వాసం. కాబట్టి అల్లుణ్ణి కాస్త మర్యాదగా మందలించిపోదామని పడుతూ లేస్తూ వచ్చేరు.

అంతా విన్నాక వేణుకి నవ్వాలో, ఏడవాలో అర్థం కాలేదు.

'అదేదో కథలో వ్రాస్తే మధ్యన మీరు నాకు నీతులు చెప్పటమెందుకండీ ?' అన్నాడు వేణు.

'ఇంతకీ అది వ్రాసిందంతా నిజమా కాదా?' నిలదీసి అడిగేడు మామగారు.

'ఆ సంగతి మీ అమ్మాయినే అడగరాదూ?'

'ఇంట్లో నిజంగా ఏమీ జరగకపోతే అదెందుకలా వ్రాస్తుందీ?' అంటూ సాగదీసింది అత్తగారు.

'అదేదో బుద్ధి గడ్డితిని అడ్డమైన చెత్తా వ్రాస్తే దానికి మీరు నన్ను యిలా క్రాస్ ఎగ్జామిన్ చెయ్యటం ఏమీ బాగా లేదు మామగారూ!' అంటూ విసుగ్గా కుర్చీలోనుండి లేచేడు వేణు.

'అదికాదు అల్లుడూ...' అంటూ అతనిని కూర్చోబెట్టి మళ్ళీ నీతిబోధ మొదలెట్టేడు ముసలాయన.

చివరికి ఆ దంపతులకు మాధవిని తనేమీ కష్టపెట్టటం లేదనీ, తమ సంసారంలో ఎలాటి కలతలూ లేవనీ అర్థమయ్యేట్లు చెప్పేసరికి అతని తలప్రాణం తోక వొచ్చినంత పని జరిగింది.

భారతీయ కర్మ సిద్ధాంతంపైన, పునర్జన్మమీద అమితమైన విశ్వాసంగల వేణుగోపాల్ ఆ రాత్రి పడుకోబోయేముందు భగవంతుణ్ణి యిలా ప్రార్థించేడు. 'ఓ ప్రభూ! నాకు మళ్ళీ జన్మ అనేది ఉంటే (ఉండకేం చేస్తుందిలే) నన్ను కుక్కగా, నక్కగా, పిల్లిగా, పిట్టగా, ఎలాగైనా పుట్టించుగానీ, రచయిత్రి భర్తగా మాత్రం వద్దు.' ●